బుధవారం

28-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 438 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## పెరుగుతున్న సీజనల్ వ్యాధులపై జాగ్రత్త

- నిర్లక్ష్యం వహించే అధికారులు సస్పెండ్
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముందడుగు తెలంగాణ:

రాష్ట్రంలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వైరల్ జ్వరాలు, డెంగ్యూ, చికున్ గున్యా కేసుల పెరుగుదలపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాక ముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని, గ్రేటర్ హైదరాబాద్, పట్టణాలు, గ్రామాల్లో ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, వైద్యారోగ్యశాఖ అధికారులు, కలెక్టర్ సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు.


## ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్

- ఈడీ, సీబీఐ కేసుల్లో ఇస్తున్నట్లు ప్రకటన
- మహిళగా కూడా పరిగణించాల్సి ఉంది
- అందుకే బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం వెల్లడి



ముందడుగు ఢిల్లీ:

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. మిగతా 2లో



### గుడ్ టచ్ బ్యాడ్ టచ్ చెపుతూ బాలికపై వేధింపులు

మిగతా 2లో



### సీఎం రాజీనామా చేయాలంటూ భారీ ర్యాలీ

మిగతా 2లో



### దేశంలో భారీగా పెరిగిన పిడుగుపాటు మరణాలు

మిగతా 3లో



### మీ స్మార్ట్ ఫోన్ పోయిందా?

మిగతా 5లో

## మాల్దీవులకు తగ్గిన భారత పర్యాటకుల సంఖ్య

- లక్షద్వీప్‌కు పెరుగుతున్న పర్యాటకులు
- భారత్ నుంచి వచ్చినవారు 2,604 అని వెల్లడి

ముందడుగు జాతీయం:



మాల్దీవులకు వెళ్లే భారత పర్యాటకుల సంఖ్య దారుణంగా పడిపోయింది. మాల్దీవుల పర్యాటక మంత్రిత్వ శాఖ నివేదికను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. గత ఏడాది ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో 54,207 మంది మిగతా 2లో

## అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

ముందడుగు హైదరాబాద్:



హైదరాబాద్ నగర పరిధిలో ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్ గా మంత్రులు ఉన్నారు..అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చరించారు. ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి.. ఇప్పటికే విచారణ మిగతా 2లో

ముందడుగు
బుధవారం, 28-08-2024, హైదరాబాద్

# సీఎం రాజీనామా చేయాలంటూ భారీ ర్యాలీ

**బారికేడ్లను బద్దలుకొట్టి.. రాళ్లు రువ్విన విద్యార్థులు**

**బెంగాల్‌లో ఉద్రిక్తంగా విద్యార్థుల ఆందోళన**



ముందడుగు పశ్చిమబెంగాల్: పశ్చిమ బెంగాల్ కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సీఎం మమతాబెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్రో సమాజ్' మంగళవారం నిరసన చేపట్టింది. 'నబన్నా అభియాన్' పేరుతో హావ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే, వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలుకొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు.

## నలుగురు విద్యార్థుల అరెస్టు..

మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమయ్యారని భాజపా నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహాడ్ జైలుకు తరలించారు.

# మాల్దీవులకు తగ్గిన భారత పర్యాటకుల సంఖ్య

(మొదటిపేజీ తరువాయి)

భారతీయ పర్యటకులు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ ఏడాది అదే కాలంలో ఆ సంఖ్య 2,604కి పడిపోయింది. ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు చైనా పర్యటకులను తమ దేశంలో పర్యటించాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ప్రారంభంలోని మొదటి ఆరు నెలల్లో అత్యధికంగా 1.2 లక్షల మంది చైనా పర్యాటకులు మాల్దీవుల్లో పర్యటించారు. లక్షద్వీప్‌కు వెళ్లే పర్యటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత ఏడాది ఏప్రిల్- జూన్ నెలల్లో 11,074 మంది దేశీయ పర్యటకులు లక్షద్వీప్‌ను సందర్శించగా.. ఈ ఏడాది అదే కాలంలో ఆ సంఖ్య 22,990కి చేరింది. అగత్తి విమానాశ్రయానికి విమాన రాకపోకలు సైతం భారీగా ఊపందుకున్నాయి. గత ఏడాది ఏప్రిల్- జూన్‌లో 418 విమానాలు రాకపోకలు సాగించగా.. ఈ ఏడాది అదే కాలంలో ఆ సంఖ్య 786కు చేరింది.

# అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టం


(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించామన్నారు. చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించబోతున్నామన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ చెప్తుతూ బాలికపై వేధింపులు

## అవగాహన పేరుతో 67 ఏళ్ల వృద్ధుడి అఘాయిత్యం

ముందడుగు మహారాష్ట్ర: సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అమ్మాయిలను కాపాడుకోవడం నేటి ప్రధాన బాధ్యత ఐపోయింది. కొంతమంది చిన్నారులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని ఎంతో మంది పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ వృద్ధుడు పాఠశాలలోని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించే నెపంతో 11 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని పుణెలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణెలోని ఓ పాఠశాలలో పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై 67 ఏళ్ల వృద్ధుడితో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే



నిందితుడు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించే నెపంతో 11 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఇదే క్రమంలో మరుసటి రోజు అవగాహన కల్పిస్తూ నిందితుడు మరికొంత మందితో అసభ్యంగా ప్రవర్తించడంతో బాధితురాలు ఉపాధ్యాయులకు విషయాన్ని తెలియజేసింది. ఉపాధ్యాయులు బాలిక తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేయగా వారు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతుందని పోలీసు అధికారి తెలిపారు.

# కను రెప్పలను కూడా మార్చేసిన వైద్యులు

## వైద్యరంగంలో మరో అపురూప ఘట్టం

ముందడుగు జాతీయం: భారతదేశ వైద్యరంగంలో మరో అపురూప ఘట్టం జరిగింది ఏఐజీ న్యూరో సర్జన్లు బ్రెయిన్ ట్యూమర్‌ను తొలగించడానికి భారతదేశంలో మొదటిసారి కనురెప్ప, ట్రాన్స్ ఆర్బిటల్ ఎండోస్కోపీ సర్జరీ చేశారు. ప్రఖ్యాత న్యూరో సర్జన్లు డా. అభిరామ చంద్ర గబ్బిటా, స్కల్ బేస్ సర్జన్, మరియు బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జరీ డైరెక్టర్ డాక్టర్. సుబోధ్ రాజు, బ్రెయిన్ ట్యూమర్‌కి ఉన్నతమైన కనురెప్పల ట్రాన్స్‌ఆర్బిటల్ ఎండోస్కోపిక్ ఎక్సిషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వినూత్న ప్రక్రియ కండరాల కోత, ఎముకలను కత్తిరించడం, మెదడు ఉపసంహరణ అవసరాన్ని తొలగించడం ద్వారా కనిష్టంగా ఇన్వాసివ్ న్యూరోసర్జరీలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. " ఈ సంచలనాత్మక శస్త్రచికిత్సా సాంకేతికతలో మేము ముందంజలో ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము" అని డాక్టర్ అభిరామ చంద్ర గబ్బిటా అన్నారు.

ముందడుగు
బుధవారం,
28-08-2024,
హైదరాబాద్

# సబ్‌స్క్రిప్షన్ ధరలను పెంచిన యూట్యూబ్

## భారత్‌లో అన్ని ధరలు సవరణ




ముందడుగు జాతీయం:
భారత్‌లో ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ వేదిక యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరలను పెంచింది. ప్రకటనలు లేకుండా కంటెంట్ వీక్షించేందుకు తీసుకొచ్చిన ఈ సదుపాయం పొందాలంటే ఇకపై ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సిందే. ఫ్యామిలీ, స్టూడెంట్, వ్యక్తిగత ప్లాన్ అన్నింటి ధరల్ని సవరించింది. కొత్త ధరలు కంపెనీ వెబ్‌సైట్‌లో ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. యూట్యూబ్ వ్యక్తిగత ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర నెలకు రూ.149గా నిర్ణయించింది. ఇంతకు ముందు ఈ ధర రూ.129గా ఉండేది. గతంలో రూ.189గా ఉన్న ఫ్యామిలీ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరను ప్రస్తుతం రూ.299కి పెంచింది. ఫ్యామిలీ ప్లాన్ తీసుకుంటే కుటుంబంలోని ఐదుగురు ప్రీమియం ప్రయోజనాలు పొందొచ్చు. ఇక ప్రీమియం స్టూడెంట్ ప్లాన్ ధర రూ.79 నుంచి రూ.89కి పెంచింది. ప్రీపెయిడ్‌తోపాటు రెన్యువల్ సబ్‌స్క్రిప్షన్ ధరల్ని వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ సవరించింది. వ్యక్తిగత ప్రీపెయిడ్ ప్లాన్ ధర నెలకు రూ.159కి సవరించింది. గతంలో ఈ ధర కేవలం రూ.139గా ఉండేది. ఇక వ్యక్తిగత త్రైమాసిక ప్లాన్ ధరను రూ.399 నుంచి రూ.459కి సవరించింది. ఇక వార్షిక ప్లాన్‌ను రూ.1290 నుంచి రూ.1490కి పెంచేసింది. అంటే ఏకంగా రూ.200 అధికం. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకొనేందుకు యూట్యూబ్ 30 సెకండ్ల పాటు అన్‌స్కిప్పబుల్ యాడ్స్‌ని చాలాకాలం క్రితమే తీసుకొచ్చింది. యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్కైబర్లను పెంచుకోవటంలో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా వాటి ధరల్ని పెంచింది.

# రామప్ప రుద్రేశ్వరుడి సేవలో గవర్నర్

## పూర్ణకుంభంతో ఘన స్వాగతం



ముందడుగు వెంకటాపూర్:
ములుగు జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. పర్యటనలో భాగంగా అక్కడికి చేరుకున్న ఆయనకు దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు గవర్నర్ ను పట్టు వస్త్రాల తో సత్కరించి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. గవర్నర్ పర్యటనలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు, భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,ఎస్పీ  శభరిష్, ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి పాల్గొన్నారు.



# దేశంలో భారీగా పెరిగిన పిడుగుపాటు మరణాలు

## పదేళ్లలో 29 వేల 804 మంది మృతి

ముందడుగు జాతీయం:
దేశవ్యాప్తంగా పిడుగుపాటు ప్రమాదం కారణంగా మరణాలు ప్రమాదక స్థాయిలో పెరుగుతున్నాయి. 2010 నుంచి 2020 మధ్యకాలంలో పిడుగుపడి జరిగిన మరణాల సంఖ్య ప్రమాద కర స్థాయిలో పెరిగాయని ఒడిశాలోని బాలాసోర్ లోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం నేతృత్వంలోని పరిశోధకుల బృందం నేషనల్ క్రైమ్ రికార్డ్స్  బ్యూరో డేటాను అధ్యయనం చేసింది. వాతావరణలో మార్పులు , విపరీత ధోరణలు.. అధిక పిడుగుపాటుకు దోహదం చేస్తున్నట్లు అధ్యయనాల్లో తేలింది. 1967 నుంచి 2020 మధ్య పిడుగుపాటుకు మరణాలు 1లక్షా01వేల 309 ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే కేవలం 2010నుంచి -2020 మధ్య కాలంలో పిడుగు పాటు మరణాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి.

### గణనీయంగా పెరుగుతున్న మరణాలు

2010నుంచి 2020 మధ్య కాలంలో దేశంలో పిడుగుపాటుల కారణంగా మరణాలు ప్రమాదకర స్థాయిలో పెరిగాయి. వాతావరణ-మార్పు ప్రేరేపిత విపరీత వాతావరణం మరిన్ని మరణాలను ప్రేరేపించే అవకాశం ఉందంటున్నారు పరిశోధకులు. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పెరిగిన ఫ్రీక్వెన్సీ మెరుపు దాడుల తీవ్రత గడిచిన దశాబ్ధ కాలంలో దేశంలో మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి దారితీసిందన్నారు. సంవత్సరానికి సగటు 1876 మరణాలు నమోదు అవుతున్నట్లు డేటా చెబుతుంది. డేటా ప్రకారం.. మొదట నాలుగు దశాబ్దాలో 71వేల 505 మరణాలు నమోదు కాగా.. కేవలం 2010నుంచి 2020 మధ్య కాలంలో 29వేల 804 మరణాలు అంటే మొత్తం మరణాల్లో మూడో వంతు కేవలం పది సంవత్సరాల్లోనే నమోదు అయ్యాయని డేటా చెబుతుంది. రానున్న రోజుల్లో పిడుగుపాటు కారణంగా మరణాలు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ-మార్పు ప్రేరేపిత విపరీత వాతావ రణం మరిన్ని మరణాలను ప్రేరేపించే అవకాశం ఉందంటున్నారు .

ముందడుగు
బుధవారం, 28-08-2024, హైదరాబాద్

# కవిత లాయర్ ముకుల్ రోహత్గీ చాలా ఫేమస్

## గంటకు ఫీజు రూ.10 నుంచి రూ.15 లక్షలు.. క్లిష్టమైన కేసులను ఒంటిచేత్తో గెలిచే వ్యక్తి

ముందడుగు జాతీయం:

దేశంలోనే అగ్రశ్రేణి న్యాయవాదులలో ఒకరిగా ముకుల్ రోహత్గీ కొనసాగుతున్నారు. ఈ క్రమంలో కవిత తరపున లాయర్ ముకుల్ రోహత్గీ గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఆయనకు క్లైంట్స్ ఇచ్చే ఫీజుపై కూడా ఆసక్తి నెలకొంది. తమ కేసులను వాదించుకునేందుకు ఇతడిని నియమించుకోవాలంటే.. గంటల సమయం లెక్కన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈయన గంటకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఫీజు ఛార్జ్ చేస్తారని చెబుతుంటారు. న్యాయ నిపుణుడే కాక, వివిధ క్లిష్టమైన కేసులను కూడా ఒంటి చేత్తో గెలిచిన వ్యక్తిగా రోహత్గీకి పేరుంది.

### హై ప్రొఫైల్ కేసులే ఎక్కువగా వాదిస్తారు

భారత ప్రభుత్వం ముకుల్ రోహత్గీ 1999 నవంబర్ లో ఐదేళ్లపాటు భారత అదనపు సొలిసిటర్ జనరల్గా నియమించింది. తర్వాత 19 జూన్ 2014 నుండి 18 జూన్ 2017 వరకు NDA ప్రభుత్వంలో భారతదేశ అటార్నీ జనరల్గా నియమితులు అయ్యారు. ముకుల్ తన పదవీకాలంలో ట్రిపుల్ తలాక్, మణిపూర్ నకిలీ ఎన్కౌంటర్ కేసు, జాతీయ న్యాయ నియామకాల కమిషన్, ఆధార్ కేసు వంటి విజయవంతమైన కేసులను వాదించారు. అటల్ బిహారీ బాజ్పేయి ప్రభుత్వ హయాంలో లా ఆఫీసర్గా కూడా పనిచేసిన రోహత్గీ 2002 అల్లర్లు , బూటకపు ఎన్కౌంటర్ కేసులలో గుజరాత్ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో వాదించారు. ముకుల్ హై ప్రొఫైల్ కేసులే ఎక్కువగా వాదిస్తారన్న పేరుంది. ఈయన గంటకు రూ.10లక్షల నుంచి రూ.15లక్షల వరకు ఫీజు ఛార్జ్ చేస్తారని తెలుస్తోంది.







# ఆదివాసులు అన్ని రంగాల్లో ముందుండాలి

## తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ముందడుగు ములుగు:

అడవిని నమ్ముకుని జీవించే నిర్మలమైన మనసు గల ఆదివాసుల, గిరిజనుల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషిచేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా భేటీ ఆయ్యారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ, డిఎఫ్ ఓలు ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధికీ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. గవర్నర్ జిల్లా అభివృద్ధిపై ఆసక్తి చూపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తాను గవర్నర్ గా భాధ్యతలు స్వీకరించిన తొలిపర్యటనగా షెడ్యూల్ ప్రాంతమైన ములుగు జిల్లాను ఎంచుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. తాను కుడా గతంలో పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు బాగున్నాయని అభినందించారు. పేదల అభ్యున్నతికి, గిరిజనులు ఆదివాసుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశం అయ్యారు.


జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం పట్ల వారిని అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ పాండు రంగారావు రామప్ప దేవాలయం, నిర్మాణం,సాండ్ బాక్స్ టెక్నాలజీ,ఆలయ విశిష్టత వివరించారు.

# ధీరోదాత్తుని కథగా దేవర



ప్రకటన నాటినుంచి నేటి ప్రమోషన్స్ వరకూ ఎప్పటికప్పుడు ఎన్టీఆర్ 'దేవర-1'పై అంచనాలు అంతకంతకూ పెరిగిపోతూనే ఉన్నాయి. రీసెంట్గా విడుదల చేసిన 'చుట్టమల్లె..' సాంగ్ వ్యూస్ ఇప్పటికే కోటి దాటిపోయాయి. కొరటాల శివ ప్రెస్టేజియస్గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. వివక్షకు, అణచివేతకు గురవుతున్న తనవారికి అండగా నిలబడి, ధర్మసంస్థాపన చేసిన ఓ ధీరోదాత్తుని కథగా 'దేవర'ను కొరటాల శివ రూపొందిస్తున్నారు. తీరప్రాంత నేపథ్యంలో సాగే భారీ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. వచ్చే నెల 27న సినిమా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సైఫ్ ఆలీఖాన్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు కెమెరా: రత్నవేలు, సంగీతం: అనిరుథ్, నిర్మాతలు:
సుధాకర్ మిక్కిలినేని,
కొసరాజు హరికృష్ణ,
నందమూరి కల్యాణ్రామ్.

# రజనీకాంత్ కూలీలో అతిథిగా



లోకేశ్ కనకరాజ్ దర్శకత్వంలో ఆమిర్ఖాన్.. గత కొన్ని రోజులుగా విపరీతంగా వైరల్ అవుతున్న వార్త ఇది. అందులో నిజం లేకపోలేదు. కాకపోతే కాస్త టైమ్ పడుతుంది అంతే. అయితే.. ఈ లోపు లోకేశ్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఓ సినిమాలో ఆమిర్ఖాన్ ప్రత్యేక పాత్ర పోషించనున్నారు. ఆ సినిమా ఏదో కాదు. రజనీకాంత్ 'కూలీ'. ముందు కొసరుగా 'కూలీ'లో నటిస్తారు ఆమిర్ఖాన్. తర్వాత అసలు సినిమా మొదలవుతుందన్నమాట. ఇదిలావుంటే.. కమల్హాసన్ 'విక్రమ్'లో రోలెక్స్ అంటూ సినిమా చివర్లో సూర్య పాత్రను పరిచయం చేసి థియేటర్లు దద్దరిల్లిపోయేలా చేశారు లోకేశ్ కనకరాజ్. ఇప్పుడు ఆ మ్యాజిక్ని 'కూలీ'లో ఆమిర్ఖాన్తో రిపీట్ చేస్తారా? అన్నది తెలియాల్సివుంది. పూణేలో మంగళవారం ఈ సినిమా షూటింగ్ మొదలైంది. మరి ఆమిర్ ఆగమనం ఎప్పుడో తెలియాల్సివుంది.

ముందడుగు
బుధవారం, 28-08-2024, హైదరాబాద్



# వెలకట్టలేని అభిమానం

ఇటీవల విడుదలైన 'మిస్టర్ బచ్చన్' సినిమాలో తన అందచందాలతో యువ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది మరాఠీ భామ భాగ్యశ్రీ బోర్సే. ఒక్క చిత్రంతోనే యూత్‌లో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ సొగసరికి తెలుగులో భారీ అవకాశాలొస్తున్నాయి. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించనుంది. దీంతో పాటు దుల్కర్ సల్మాన్ సినిమాలో కూడా ఈ భామ నాయికగా ఖరారైందని వార్తలు వినిపిస్తున్నాయి. తొలి చిత్రంలోనే తెలుగు ప్రేక్షకులు తనపై అభిమానాన్ని చూపించారని, ఓ ఫ్యామిలీ మెంబర్‌లా చూసుకున్నారని భాగ్యశ్రీ ఆనందం వ్యక్తం చేసింది. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. "మిస్టర్ బచ్చన్' చిత్రంలో జిక్కీ పాత్ర ఎంతగానో నచ్చిందని నాకు సందేశాలు పంపిస్తున్నారు. మీ ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. ఇండస్ట్రీలో నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నా తదుపరి సినిమాల గురించి ఆసక్తికరమైన విషయాలను మీతో పంచుకోవాలని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఆ విషయాలను త్వరలో వెల్లడిస్తా' అని పేర్కొంది.



# మీ స్మార్ట్ ఫోన్ పోయిందా?

## అందులో ఉండే బ్యాంక్, పేమెంట్ యాప్స్ వాటిని ఇలా డిలీట్ చేసుకోండి

ముందడుగు ప్రత్యేకం:
ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి జీవితంలో స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ పేమెంట్స్ ప్రధాన భాగమైపోయాయి. ఇప్పుడు చాలా రకాల బ్యాకింగ్ సేవలను ఆన్‌లైన్ మోడ్‌లో యాక్సెస్ చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ దొంగతనాలు, వాటి ద్వారా చేసే సైబర్ మోసాలు భారీగా పెరిగిపోతున్నాయి. ప్రజల్లో కొంచెం నిర్లక్ష్యంగా ఉన్నా సరే, కేటుగాళ్లు ఫోన్లు, వాటిలో ఉన్న పేమెంట్ యాప్స్ ద్వారా డబ్బు దోచేస్తున్నారు. ఫోన్ దొంగతనానికి గురైతే బ్యాంకు అకౌంట్ ఖాళీ అయిపోతుందేమో అనే భయం ఎవరికైనా కలుగుతుంది. అయితే కొన్ని టిప్స్ పాటిస్తే దొంగలు పేమెంట్ యాప్స్ ద్వారా డబ్బు దొంగిలించకుండా జాగ్రత్త పడవచ్చు.

ఫోన్‌ను ఎవరైనా దొంగ ఎత్తుకెళ్లిపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఆండ్రాయిడ్ డివైజెస్‌లో జీమెయిల్ అకౌంట్‌తో ఫోన్‌లో ఉన్న గూగుల్ పే , ఫోన్‌పే లాంటి పేమెంట్ అప్లికేషన్లు లేదా ఇతర బ్యాకింగ్ యాప్స్ రిమోట్‌గానే డిలీట్ చేయవచ్చు. అదెలాగో స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ద్వారా తెలుసుకుందాం.

### జీమెయిల్ ద్వారా..

స్టెప్ 1: ఇతరుల ఫోన్ లేదా కంప్యూటర్‌లో జీమెయిల్ అకౌంట్‌కి లాగిన్ అవ్వాలి.
స్టెప్ 2: జీమెయిల్ స్క్రీన్ పైభాగంలో కుడివైపున ఉన్న ప్రొఫైల్ సెక్షన్‌పై క్లిక్ చేయాలి. కొన్ని ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిలో "మేనేజ్ యువర్ అకౌంట్" ఆప్షన్‌పై నొక్కాలి.
స్టెప్ 3: ఇప్పుడు కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో "సెక్యూరిటీ" ఆప్షన్ క్లిక్ చేయాలి. ఇక్కడ దొంగతనానికి గురైన ఫోన్ వివరాలు చూడవచ్చు.
స్టెప్ 4: ఫోన్‌లోని "గూగుల్ ప్లే స్టోర్" నుంచి, తొలగించాలనుకుంటున్న అప్లికేషన్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేయవచ్చు.

### గూగుల్ పే నుంచి..

మీ ఫోన్ పోతే, గూగుల్ ప్లే స్టోర్ ను ఉపయోగించి దాని నుంచి ఏ అప్లికేషన్ అయినా డిలీట్ చేయవచ్చు. అదెలాగో స్టెప్-బై-స్టెప్ తెలుసుకుందాం.
స్టెప్ 1: స్నేహితుడి ఫోన్ లేదా కంప్యూటర్‌లో గూగుల్ అకౌంట్‌తో Google Play Store లోకి లాగిన్ అవ్వాలి. ప్లే స్టోర్ స్క్రీన్ పైభాగంలో కుడివైపున ఉన్న ప్రొఫైల్‌పై క్లిక్ చేయాలి.
స్టెప్ 2: ఇప్పుడు కొన్ని ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిలో "మేనేజ్ యాప్స్ అండ్ డివైజ్" అనే ఆప్షన్‌కి వెళ్లాలి.
స్టెప్ 3: మేనేజ్ యాప్స్ ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. తర్వాత దొంగతనానికి గురైన ఫోన్‌లో ఏవేం యాప్స్ ఇన్‌స్టాల్ అయ్యాయో అవన్నీ కనిపిస్తాయి.
స్టెప్ 4: ఇప్పుడు ఏదైనా యాప్ దగ్గర "అన్‌ఇన్‌స్టాల్" బటన్‌పై క్లిక్ చేసి, వాటిని మొబైల్ నుంచి డిలీట్ చేయవచ్చు. పేమెంట్ యాప్‌తో పాటు ఎలాంటి సెన్సిటివ్ యాప్స్ అయినా రిమూవ్ చేయవచ్చు.